Hans India

# 'Provide innovative solutions to research problems'

HANS NEWS SERVICE
VIZIANAGARAM

LENDI College has organised a one-day faculty training programme on 'Research Insights'.

Dr Rajiv K Tayal, former scientist, Government of India, encouraged faculty to approach their research problems at the micro-level and provide innovative and novel solutions.

He encouraged the faculty stating that great scientists in history addressed every problem through scientific principles and methods and continued their research and achieved wonders.

Later Dr D Radha Prasad Raju, explained to the faculty the schemes and research grants provided by various government organisations that encourage research. He said that the faculty should continue research by exploring various research problems and solution methods and applying for research grants.

Principal Dr V V Rama Reddy said that the students should not only be taught engineering education but also be made aware of research by teachers who themselves should improve research skills.

He said that several research institutes run by the Government of India provide grants to promote research. The main objective of the programme was to teach research techniques.

27/01/2025 VISAKHAPATNAM Pg 03

ఆంధ్రప్రభ

## పరిశోధనల్లో ప్రశ్నించడమే ఆధునిక పురోగతికి మూలం

### ● లెండిలో రీసెర్చ్ ఇన్సైట్ పుస్తక రచయిత డాక్టర్ కెతాయల్



డెంకాడ, జనవరి 26(ఆంధ్రప్రభ): లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ ఐ ఈ టి) ఆర్ అండ్ డి సెంటర్ చే రీచర్చ్ ఇన్సైడ్స్ అన్న అంశం పై ఒక రోజు అధ్యాపక శిక్షణ నిర్వహించమైనదని సంస్థ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డానరేష్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా, వక్తగా డా. రాజీవ్. కె.తాయల్, పూర్వపు సైంటిస్ట్-జి, డి.ఎస్.టి, భారత ప్రభుత్వం. అతిధి, వక్తగా డా.డి. రాధా ప్రసాద రాజు , పూర్వపు సైంటిస్ట్-జి, హెడ్ అఫ్ డివిజన్, డి.ఎస్.టి, భారత ప్రభుత్వం విచ్చేసారు. అధ్యాపకులను ఉదేశిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి.రామ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను నేర్పడమే కాకుండా, పరిశోధనలో మెళకువలను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకొని, పరిశోధన తత్వాన్ని నేర్పాలని తెలిపారు.

పరిశోధన ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే నిర్వహిస్తున్న పలు పరిశోధ సంస్థలు పరిశోధన అనుమతులను అందిస్తున్నాయని తెలిపారు. పరిశోధన రంగంలో నిష్ణాతులతో పరిశోధన మెళకువలను మరియు పరిశోధ అనుమతుల పద్ధతిని తెలిసుకోవడము ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశమని తెలిపారు. కళాశాల యాజమాన్యం పరిశోధనపై ఎక్కువ దృష్టి పెడుతూ, అధ్యాప కుల, విద్యార్థుల ప్రయోజనం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్యక్రమ అతిధి ,వక్త డా.డి. రాధా ప్రసాద రాజు, పరిశోధన ప్రోత్సహిం చాడని పలు ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తున్న పథకాలను మరియు పరిశోధన అనుమతుల గూర్చి అధ్యాపకులకు వివరించారు. అధ్యాపకులు పరిశోధన సమస్యను అన్వేషించడం, పరిష్కార పద్ధతులను గూర్చి పరిశోధన అనుమతులకు పలు సంస్థలకు అభ్యర్ధన ద్వారా పురోగతి సాధించాలని తెలిపారు. కార్యక్రమ ముఖ్య అతిధి ,వక్త డా. రాజీవ్.కె.తాయల్ పరిశోధన సమస్యను సూక్ష్మంగా పరిశీలించి, వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయుటకు పలు మెళకువలను అధ్యాపకులకు తెలిపారు. చెరిత్రలో మహాజ్ఞానులు ప్రతి సమస్యను సైన్స్ సూత్రాలు మరియు పద్ధతులను ద్వారా ప్రశ్నలతో ప్రశ్నిస్తూ, పరిశోధనను నిరంతరం కొనసాగించి అద్భుతాలు చేసారని అధ్యాపకులను ప్రోత్సహించారు. పరిశోధన అనుమతులకు అధ్యాపకులు చేయాల్సిన పనులైన సాంకేతిక సమస్య క్లుప్తంగా వివరించడం, పరిష్కార పద్ధతి రూపకల్పన, నివేదిక (ఎగ్జిక్యూటివ్ సమ్మరీ), పలు అంశాలని గూర్చి చర్చించారు. కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్ డా కోడూరు సురేష్ అతిధులను సత్కరించగా, ప్రిన్సిపాల్ డా.వి.వి. రామా రెడ్డి, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్, నిర్వాహకులు డా డి.నరేష్ కుమార్, కార్యక్రమ నిర్వాహకులు డా వి.అంజి రెడ్డి, పలు విభాగాల అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

27/01/2025 | Vijayanagaram | Page : 5
Source : https://epaper.prabhanews.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## ప్రశ్నించడమే ఆధునిక పురోగతికి మూలం

**డెంకాడ:** లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆర్ అండ్ డి సెంటర్ సంయుక్తంగా ఆదివారం రీసెర్చ్ ఇన్సిట్స్ అన్న అంశంపై ఒక రోజు అధ్యాపక శిక్షణ నిర్వహించారు. సంస్థ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎస్టి భారత ప్రభుత్వం పూర్వపు సైంటిస్ట్ డాక్టర్ రాజీవ్ కె.తాయల్, డిఎస్టి హెడ్ఆఫ్ డివిజన్ డాక్టర్ డి. రాధా ప్రసాదరాజు పాల్గొని పరిశోధనలను ప్రోత్సహించడానికి పలు ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తున్న పథకాలను, పరిశోధన అనుమతుల గూర్చి అధ్యాపకులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్ డాక్టర్ కోడూరు సురేష్, నిర్వాహకులు డాక్టర్ డి.నరేష్కుమార్, డాక్టర్ వి.అంజి రెడ్డి, పలు విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

Date: 2025-01-27, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

విశాలాంధ్ర

# పరిశోధనల్లో ప్రశ్నించడమే ఆధునిక పురోగతికి మూలం



విశాలాంధ్ర - డెంకాడ : లెండి ఇంజనీరింగ్ జొన్నాడ, ఆదివారం లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ ఐ ఈ టి) ఆర్ డి సెంటర్ చే రీసెర్చ్ ఇన్సిగేట్స్ అన్న అంశం పై ఒక రోజు అధ్యాపక శిక్షణ నిర్వహించమైనదని సంస్థ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డా నరేష్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మరియు వక్తగా డా. రాజీవ్.కె.తాయల్, పూర్వపు సైంటిస్ట్-జి, డి.ఎస్.టి, భారత ప్రభుత్వం. గౌరవ అతిధి మరియు వక్తగా డా.డి. రాధా ప్రసాద రాజు , పూర్వపు సైంటిస్ట్-జి, హెడ్ అఫ్ డివిజన్, డి.ఎస్.టి, భారత ప్రభుత్వం విచ్చేసారు. అధ్యాపకులను ఉదేశిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి.రామ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను నేర్పడమే కాకుండా, పరిశోధనలో మెళకువలను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకొని, పరిశోధన తత్వాన్ని నేర్పాలని తెలిపారు. పరిశోధన ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే నిర్వహిస్తున్న పలు పరిశోధ సంస్థలు పరిశోధన అనుమతులను అందిస్తున్నాయని తెలిపారు. పరిశోధన రంగంలో నిష్ణాతులతో పరిశోధన మెళకువలను మరియు పరిశోధ అనుమతుల పద్ధతిని తెలిసుకోవడము ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశమని తెలిపారు. కళాశాల యాజమాన్యం పరిశోధనపై ఎక్కువ దృష్టి పెడుతూ, అధ్యాపకులు మరియు విద్యార్థుల ప్రయోజనం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమ అతిధి మరియు వక్త డా.డి. రాధా ప్రసాద రాజు పరిశోధన ప్రోత్సహించాడని పలు ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తున్న పథకాలను మరియు పరిశోధన అనుమతుల గూర్చి అధ్యాపకులకు వివరించారు. అధ్యాపకులు పరిశోధన సమస్యను అన్వేషించడం, పరిష్కార పద్ధతులను గూర్చి పరిశోధన అనుమతులకు పలు సంస్థలకు అభ్యర్థన ద్వారా పురోగతి సాధించాలని తెలిపారు. కార్యక్రమ ముఖ్య అతిధి మరియు వక్త డా. రాజీవ్.కె.తాయల్ పరిశోధన సమస్యను సూక్ష్మంగా పరిశీలించి, వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయుటకు పలు మెళకువలను అధ్యాపకులకు తెలిపారు. చెరిత్రలో మహా జ్ఞానులు ప్రతి సమస్యను సైన్స్ సూత్రాలు మరియు పద్ధతులను ద్వారా ప్రశ్నలతో ప్రశ్నిస్తూ, పరిశోధనను నిరంతరం కొనసాగించి అద్భుతాలు చేసారని అధ్యాపకులను ప్రోత్సహించారు. పరిశోధన అనుమతులకు అధ్యాపకులు చేయాల్సిన పనులైన సాంకేతిక సమస్య క్లుప్తంగా వివరించడం, పరిష్కార పద్ధతి రూపకల్పన, నివేదిక (ఎగ్జిక్యూటివ్ సమ్మరీ) మరియు పలు అంశాలని గూర్చి చర్చించారు. కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్ డా కోడూరు సురేష్ అతిధులను సత్కరించగా, ప్రిన్సిపాల్ డా.వి.వి.రామ రెడ్డి, ఆర్ %డ% డి కోఆర్డినేటర్ మరియు నిర్వాహకులు డా డి.నరేష్ కుమార్, కార్యక్రమ నిర్వాహకులు డా వి.అంజి రెడ్డి, పలు విభాగాల అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Date: 27/01/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/

ఈనాడు
epaper.eenadu.net

# పరిశోధనలను ప్రశ్నించడమే పురోగతికి మూలం

డెంకాడ, న్యూస్‌టుడే: పరిశోధనలను ప్రశ్నించడమే ఆధునిక పురోగతికి మూలమని ఇన్సైట్ పుస్తక రచయిత డాక్టర్ రాజీవ్ కె. తాయల్ అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 'రీసెర్చ్ ఇన్సైట్' అంశంపై అధ్యాపక శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథి, వక్తగా డాక్టర్ రాజీవ్ కె.తాయల్, గౌరవ అతిథిగా శాస్త్రవేత్త డి.రాధాప్రసాదరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ కె.తాయల్ మాట్లాడుతూ వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మెలకువలను వివరించారు. డి.రాధా ప్రసాద్ రాజు మాట్లాడుతూ అధ్యాపకులు పరిశోధన సమస్యను అన్వేషించడం, పరిష్కార పద్ధతులను గుర్తించడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థుల ప్రయోజనం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతిథులను సత్కరించారు.



మాట్లాడుతున్న రచయిత రాజీవ్ కె.తాయల్

Date : 27/01/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo :